నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023
SURYAPET
పేజీలు PAGES : 12



గరిడేపల్లి : కల్మల్‌చెర్వు గ్రామంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు

లోపలి పేజీల్లో..

స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ఉపాధి అవకాశాలు
సూర్యాపేట జిల్లాలో విద్యుత్
వ్యవస్థ బలోపేతానికి రూ.1,342 కోట్ల ఖర్చు
సీఎం కేసీఆర్ సంకల్పం,
మంత్రి జగదీశ్‌రెడ్డి కృషితో
తీరిన కరెంట్ కష్టాలు
సమైక్య పాలనలో అరకొర
కరెంట్‌తో జనం అవస్థలు
నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు
ఇప్పుడు కోతల్లేవు.. ఆయిల్ ఇంజన్లు,
ఇన్వర్టర్లు కనిపిస్తలేవ్..



# నాడు కారు చీకట్లు
# నేడు కాంతిరేఖలు

## సకల రంగాల్లో వెలుగులు నింపిన 24 గంటల కరెంట్

సమైక్య పాలనలో కరెంట్ లేక జనం ఎన్నో అవస్థలు పడ్డారు. రోజు మొత్తంలో వచ్చే ఆరు నుంచి ఎనిమిది గంటల కరెంట్‌తో ఏ పనులూ కాకపోయేవి. పరిశ్రమలు నడువకపోయేవి. వ్యాపార సంస్థలు, దవాఖానలు జనరేటర్లపై ఆధారపడేవి. వచ్చిపోయే కరెంట్‌తో పూర్తి స్థాయిలో నీరందక పంట పొలాలు ఎండిపోయేవి. లోఓల్టేజీతో వచ్చే కరెంట్‌తో తరుచూ మోటర్లు, ఫ్యాన్లు, టీవీలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయేవి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించారు. ఆ శాఖ మంత్రిగా జగదీశ్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో పనిచేశారు. కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. నాటి ఇబ్బందులన్నీ అధిగమించి అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నారు. 2017 సంవత్సరం నుంచి 24 గంటల కరెంట్‌ను సరఫరా చేస్తున్నారు. నాడు అంధకారంలో మగ్గిన తండాలు, మారుమూల గ్రామాల్లోనూ నేడు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతున్నది. పరిశ్రమలు విరామం లేకుండా నడుస్తున్నాయి. స్వయం ఉపాధిని నమ్ముకొని పని చేసుకునే వారికి నిరంతర కరెంట్ ఎంతో దోహదపడుతున్నది. బోర్లు, బావుల ద్వారా రైతులు పంటలు పుష్కలంగా పండిస్తున్నారు. విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగినా సర్కారు ఏ సమస్యా లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త పడుతున్నది. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే మెరుగైన విద్యుత్ కోసం రూ.1,342 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది.

– సూర్యాపేట, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)

III లో..



### 24గంటల కరెంటుతో పనులు ముమ్మరంగా నడుస్తున్నయ్

ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు సరిగ్గా ఉండకపోవడంతో ఫర్నిచర్, ఉడ్ వర్క్ పనులు అసలు జరిగేవి కావు. సీఎం కేసీఆర్ పెద్ద పరిశ్రమల నుంచి చిన్న పరిశ్రమల వరకు 24గంటల కరెంటు ఇవ్వడంతో నేడు రోజంతా మిషన్లు నడుస్తున్నాయి. ఫర్నిచర్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పనులు ఎక్కువ జరుగుతుండడంతో నెలకు 40 నుంచి 50 వేల రూపాయల వరకు సంపాదిస్తున్నాం. మరో నలుగురికి ఉపాధి దొరుకుతున్నది. పరిశ్రమలకు 24గంటల విద్యుత్ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు.

– పగిడోజు యశోద, జనగాం క్రాస్ రోడ్డు (సూర్యాపేట రూరల్)

# కాంగ్రెస్‌పై కర్షకుల కన్నెర్ర

**రైతు బంధు ఆపేయాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంపై మండిపాటు**

రెండోరోజూ ఆందోళనలు చేసిన అన్నదాతలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

కాంగ్రెస్ దిష్టిబొమ్మల దహనం

రైతుబంధు సాయం నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రెండోరోజూ రోడ్డెక్కి బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఆందోళనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. మాణిక్‌రావు ఠాక్రే, రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని శపథం చేశారు.

## సూర్యాపేట జనమంతా మంత్రి జగదీశ్‌రెడ్డి వెంటే

ఈ ఎన్నికల్లో విపక్షాలకు డిపాజిట్లు గల్లంతే

బీఆర్‌ఎస్‌కు హ్యాట్రిక్ విజయం ఖాయం
ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్
పెన్‌పహాడ్ మండలానికి చెందిన పలువురు
కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

8లో..

# అమిత్‌షా సభ అట్టర్ ఫ్లాప్

**సూర్యాపేటలో వెలవెలబోయిన బీజేపీ సభ**

30 వేలు అనుకుంటే 10 వేల మంది కూడా రాలేదు

నాలుగు నియోజకవర్గాల నుంచి తరలించినా ఖాళీ కుర్చీలే దర్శనం

12 నిమిషాలతో ప్రసంగం ముగించిన అమిత్ షా

3లో..

సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం బీజేపీ నిర్వహించిన సభ అట్టర్ ఫ్లాప్ అయ్యింది. జనం లేకుండా వెలవెలబోయింది. సభలో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకాగా ఆశించిన మేర జనం రాకపోవడంతో ఆయన 45 నిమిషాల ప్రసంగాన్ని 12 నిమిషాలకే ముగించాల్సి వచ్చింది. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుంచి 30 వేల మంది వస్తారనుకుని ఏర్పాట్లు చేయగా 10 వేల మంది కూడా రాకపోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం కనిపించింది. సభలో ముఖ్య నేతలు ప్రసంగిస్తుండగానే చాలా మంది వెళ్లిపోయారు. బీజేపీకి పట్టులేని సూర్యాపేటలో అమిత్‌షా లాంటి అగ్రనాయకులు వస్తే ఏదో జరుగుతుందనుకున్న ఆ పార్టీ నాయకులకు గట్టి షాక్ తగిలినట్లయ్యింది.

– సూర్యాపేట, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)



సూర్యాపేట : బీజేపీ సభలో అమిత్‌షా మాట్లాడుతుండగా ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు